విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 16, ఏప్రిల్ - 2024 4 పేజీలు



కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-కొండాపురం : టిడిపి మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలోనికి వలసల పర్వం కొనసాగుతుంది. హైదరాబాదులో గొట్టి గుండాల పాలెం సర్పంచ్ కోవి మాలాద్రి తో పాటు సుమారు 50 కుటుంబాలు టిడిపిలో చేరారు. అదేవిధంగా అనేక గ్రామాల వారు వైసీపీని వీడి టిడిపి లోకి వస్తున్నారు. అందులో భాగంగా కొండాపురం మండలం ఆది మూర్తి పురం ఎస్సీ బీసీ కాలనీలకు చెందిన 15 కుటుంబాలు సోమవారం వైసీపీని వదిలి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో గానుగు పెంట పంచాయతీ తొమ్మిదో వార్డ్ నెంబర్ బిల్లా చిన అంకమ్మ ఆమె భర్త బిల్లా హజరత్ ప రై మాధవ, తుళ్ళిబెల్లి రాయుడు, బెజవాడ ఆదాము, బెజవాడ మనోజ్ , గోపిదేశి మాల్యాద్రి యాదవ్ ,టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ నెల్లూరులోని కాకర్ల నివాసం నందు కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువా కప్పి సాధారణంగా పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు అభాగ్యులకు ఆపద్బాంధవుడు పేదల పెన్నిధి అన్నదాన ప్రభువు అక్క చెల్లెమ్మల ఆశాజ్యోతి ఆరోగ్య సంజీవిని

2

రాష్ట్రాభివృద్ధి,సంక్షేమం ఒక్కచంద్రబాబుకే సాధ్యం :మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 51వ డివిజన్ కపాటి పాళెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు 80వేల ఇళ్లు తిరిగానని... నిరుపేదల కష్టాలు, బాధలు అన్నీ తెలుసుకున్నానని.. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే...వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నగరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింట కెళ్లి2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి తెలియ జేశారు.చంద్రబాబు ప్రవేశ పెట్టిన టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్లో నివసించే ప్రజల ఆర్థిక పరిస్థితి చాలా తక్కువగా ఉందన్నారు. అధిక శాతం చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం గడుపుతుంటారన్నారు. ఇలాంటి ఏరియాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలన్నారు. నెల్లూరులోని మొత్తం 94వేల ఇళ్లలో సుమారు 80వేల ఇళ్ల వరకు డోర్ టూ డోర్ తిరిగానని తెలిపారు. మరో 14 వేల ఇళ్లను తిరగాలని...వాటిని కూడా ఎన్నికల లోపల కంప్లీట్ చేస్తానని చెప్పారు. ప్రధానంగా యలమవారిదిన్నె, 51వ డివిజన్, సర్వేపల్లి కాలువ కట్ట, పెన్నా రివర్ కట్ట, కుసుమ హరిజనవాడ, ధీనదయాళ్ నగర్ ఇటువంటి ఏరియాల్లో వారి ఆదాయం చాలా తక్కువని.. ఎందుకంటే చదువు కున్న వారి

2

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి

– 20, 21, 24వ వార్డులో కావ్యక్రిష్ణారెడ్డికి నీరాజనాలు

– కావలిని అభివృద్ధి చేసి చూపుతానని వాగ్దానం

విశాలాంధ్ర - కావలి : రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా టీడీపీ అధినేత నారా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రజలను కోరారు. కావలి పట్టణంలోని 20, 21, 24 వార్డుల్లో ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బాణా సంచా పేలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ అభిమానులు సందడి చేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు వింటూ పరిష్కార మార్గాలు చూపుతూ క్రిష్ణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఆయన అడగడుగునా జన నీరజనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రతి సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే 50 సంవత్సరాలు నిండిన వారికి 4000 పెన్షన్ ఇంటి వద్దనే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు. వాలంటీర్లను టీడీపీ ప్రభుత్వం కొనసాగించడం జరుగుతుందన్నారు. అనుభవం, బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. తాను డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారన్నారు. జగన్ అసమర్థ, అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. జగన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయన్నారు. యువత భవితకు బాబు హామీ ఇస్తున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే గా నాకు ఒక్క అవకాశం కల్పిస్తే కావలి ని అభివృద్ధి చేస్తానని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, మ్యానిఫెస్టో లోని ప్రతి హామీని నెరవేరుస్తానని అన్నారు. కావలి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, బీజేపీ పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కార్యదర్శి మంద కిరణ్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, పెద్ద ఎత్తున టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మామిడి ప్రియులను మోసం చేస్తున్నారు

ఉలవపాడు మామిడికి ఇంకా సమయం

విశాలాంధ్ర-ఉలవపాడు : ఉలవపాడు అనగానే మామిడి కాయలకు పెట్టింది పేరు ఇక్కడ రుచికరమైన మామిడి కాయలు వేసవికాలంలో మే నెల నుంచి ప్రారంభమవుతాయి. కానీ అక్రమార్జన లక్ష్యంగా పెట్టుకున్న కొందరు దళారులు ఉలవపాడు ప్రాముఖ్యతను ఎర చూపి వేరువేరు ప్రాంతాలకు చెందిన నాసిరకమైన మామిడి పండ్లను తెచ్చి జాతీయ రహదారి మామిడి తోటల సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేసి గ్యాస్ ద్వారా పండించిన పక్వానికి రాని పండ్లను అమ్ముతూ మామిడి ప్రియులను దోచుకుంటున్నారు.తీరా వారు ఇంటికెళ్లి చూసుకొని మోసపోయాం అని తెలుసుకొని డబ్బులు వెచ్చించి కొన్న కాయలును తినలేక పడ వేస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు ఈ విషయమై ఇలాంటి చర్యలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఎన్నో దశబ్దాల గా సంపాదించుకున్న పేరు ను కొందరు తమ స్వార్థం కోసం రోడ్డున పడ వేస్తుంటే చూస్తుండవలిసి వస్తుంది అని రైతులు వపోతున్నారు. నాణ్యత లేని పాకానికి రాని పండ్లను అమ్మడం వళ్ళ కొనేవారు ఉలవపాడులో రైతులు మోసం చేస్తున్నారు అక్కడ కాయలు కొనవద్దు అని కొందరు సమాజిక మధ్యమాల ద్వారా చెప్పడంతో ఉలవపాడు మామిడి రైతలకు ఇబ్బంది కరంగా ఉంటుంది కావున ఇకనైనా అధికారులు ప్రజా సంఘాల నాయకులు రైతుసంఘాలు స్పందించి ఉలవపాడు మామిడి కాయల విలువ తగ్గించే దళారుల పై ఉక్కుపాదం మోపి మామిడి రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టాలని మామిడి రైతులు దీనంగా వేడుకొంటున్నారు.

సర్వేపల్లిని అభివృద్ధి చేశాం.. ఓటు అడిగే హక్కు మాకే వుంది –టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వెంకటాచలం మండలం ఈదగాలి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా పెద్దఅక్క సంయుక్తమ్మ ఈదగాలికి కోడలిగా వచ్చినప్పటి నుంచినాకుఈఊరితో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 1994లో నేను మొదటి సారి ఎమ్మెల్యే అయ్యే నాటికి ఈదగాలికి తారురోడ్డు లేదు, మంచి నీటి పథకాలు లేవువీధిలైట్లు కూడా లేని దుస్థితి చుట్టూ కర్రతుమ్మ చెట్లు, మధ్యలో ఊరు. పొలాల్లోకి వెళ్లేందుకు కూడాదారులులేవు కండ్రిగ వాసులైతే ఎండాకాలంలో 2, 3 కిలోమీటర్లు నడిచి నీళ్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి అలాంటి పరిస్థితుల్లో ఈదగాలిలో తాగునీటిసమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిధులు తెచ్చి నాలుగు ఓవర్ హెడ్ ట్యాంకులు కట్టించానుటీడీపీ ప్రభుత్వ హయాంలో 6 కోట్లతో సిమెంట్ రోడ్లు వేయించి ఊరికి కొత్త రూపు తెచ్చాను 1.28 కోట్లతో ఇరిగేషన్ వ్యవస్థను సమూలంగా ఆధునికీకరించాం.100 శాతం ఇళ్లకు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడంతో పాటు 372 ఎల్ఈడీ వీధి దీపాలు వేయించాం 49.50ఎకరాల సీజేఎఫ్ఎస్ భూములను డీకేటీ పట్టాలుగా మార్చడం ద్వారా 50 మంది పేద రైతులకు ప్రయోజనాలు కలిగించాం.పొలాల్లో లింకు రోడ్లు, డొంక రోడ్లు వేయించి రైతుల కష్టాలు తీర్చాం సర్వేపల్లి నుంచి ఇడిమేపల్లి, ఈదగాలి మీదుగా పూడిపర్తి వరకు తారు రోడ్డు వేయించాను.గిరిజన బిడ్డలుండే శ్రీకాంత్ కాలనీ చుట్టూ వందల ఎకరాల్లో గ్రావెల్ తవ్వి కాకాణి అండ్ బ్యాచ్ కోట్లాది రూపాయలు దోచేస్తోంది.గ్రావెల్ తవ్వకాల ద్వారా దోచేస్తున్న వందల కోట్లలో పేద కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల చొప్పున ఇస్తే కాకాణిది ఏం పోతుంది పేదల ఇళ్లు చుట్టూ 30 అడుగుల లోతులో గ్రావెల్ గుంతలు తవ్వి మహిళలు, పిల్లలు బయటకు రావాలంటేనే వణికిపోయే పరిస్థితి తెచ్చారు. శ్రీకాంత్ కాలనీ వాసులకు మేము రోడ్లు వేయించి,కాలనీ ఇళ్లు కట్టిస్తేఈరోజుఇక్కడి గిరిజన బిడ్డలను చెరువులో చేపలు పట్టుకునేందుకు అనుమతించడం లేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈదగాలి చుట్టూఎన్ని ఎకరాల్లో గ్రావెల్ ఎత్తేశారు. ఎన్నికోట్లు సంపాదించారో లెక్కలుచెప్పి పేదలకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ఈ ఊళ్లో కాకాణి ఓట్లు అడగాని సోమిరెడ్డి అన్నారు

దుకాణాల వద్ద పరిశుభ్రత లేకుంటే చర్యలు తప్పవు

నిషేధిత ప్లాస్టిక్ క్రయవిక్రయాలు మానుకోండి–ఆరోగ్యశాఖ అధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, వాణిజ్య కేంద్రాలు, రోడ్డు మార్జిన్ వ్యాపారులు, తోపుడు బండ్లు, టీ, టిఫిన్ అంగళ్లు,కేఫ్ లు, టెంకాయల అంగళ్లు, జ్యూస్ షాపులు తదితర వ్యాపారాల నిర్వాహకులు తమ ప్రాంగణంలో చెత్త బుట్టలను తప్పనిసరిగా ఉంచుకుని, కొనుగోలు దారులు వాటినివినియోగించేలా సూచనలను దుకాణాల్లోప్రదర్శించాలనినగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. స్థానిక ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్టు, ఆచారి వీధి, చిన్న బజార్, పెద్ద బజార్ తదితర ప్రాంతాల్లోని దుకాణాలను డాక్టర్ సోమవారం తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా చెత్త బుట్టలు ఏర్పాటు చేయకుండా, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచుతున్నదుకాణాల నిర్వాహకులకుజరిమానాలు విధించారు.నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు.200 కేజీల నిషేధిత ప్లాస్టిక్ ను జప్తు చేసుకుని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలు విధించారు. అనంతరం స్థానిక దుకాణాల నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ వ్యాపార వాణిజ్యప్రాంగణాలలోచెత్తబుట్టలనుతప్పనిసరిగావినియోగించాలని, వాటిపై నగర పాలక సంస్థ కేటాయించిన లోగో స్టిక్కర్‌ను అతికించాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందజేయాలని, బహిరంగ ప్రదేశాల్లోచెత్తనువేస్తేకఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. డ్రైను కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం వల్లమురుగునీటి ప్రవాహంలోఅడ్డంకులు ఏర్పడుతాయని, ప్రతిఒక్కరూ క్రమశిక్షణగాచెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలనిసూచించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైనేజీ కాలువల్లో పూడికతీత,సిల్ట్ తొలగింపుపనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ కార్యకర్తలు

(మొదటి పేజీ తరువాయి)

రూపకర్త అయినటువంటి కాకర్ల సురేష్ వెంట నడవడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం హయాంలోనే మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందిందని, గత 40 సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులు నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అందుచేత ప్రతి ఒక్కరు తెలుగుదేశాన్ని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చెరుకూరి వెంకటాద్రి జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య రైతు అధ్యక్షులు పోలినేనిరమేష్ నియోజకవర్గ రైతు కార్యదర్శి నర్రా చెంచునాయుడు బూత్ కన్వీనర్ మాధవరపు కొండలరావు గ్రామ అధ్యక్షులు కొన్ని మాల్యాద్రి ఎస్ఎస్ఎల్ కార్యవర్గ సభ్యులు మంచాల శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఒక్కచంద్రబాబుకే సాధ్యం :మాజీ మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్య కూడా స్వల్పంగా ఉంటుందన్నారు. ఇప్పుడు పరిస్థితు మారాయని కొంత మంది పిల్లలు బాగాచదువుకుంటున్నారని.మిగతా వారికి కూడా ప్రభుత్వం సపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా.. నిరుపేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయని తెలిపారు. వృద్ధుల 3వేల పెన్షన్ ని 4వేలు, వికలాంగులకి రూ. 6వేలు, 18 ఏళ్ళు దాటిన ప్రతి పేద మహిళకి నెలకి రూ. 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలను చంద్రబాబు మేని ఫెస్టోలో తీసుకువస్తున్నారన్నారు. ప్రభుత్వం అంటే ఒక డెవలప్ మెంట్ చేయాలి, మరో పక్క సంక్షేమం చేయాలన్నారు. అలాగే పిల్లల భవిష్యత్ బాగుండాలంటే.రాష్ట్రంలో పరిశ్రమలు రావాలిరియల్ఎస్టేట్వ్యాపారాలు బాగా జరగాలన్నారు. ఏ తల్లిదండ్రులైనా తన బిడ్డలు మంచి ఉద్యోగాలు, బాగా వ్యాపారాలు చేసుకొని స్థిరపడాలనే కోరుకుంటారన్నారు. నెల్లూరులో అరాచక పాలన కారణంగా...వ్యాపారస్తులు ఎవరు కూడా ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ కి గుర్తుకి వేసి...గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి... భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని నెం.1 మోడల్సిటీగాచేసిచూపిస్తామని నారాయణ హామీ ఇచ్చారు.

వైద్యశాఖఅధికారిపైచర్యతీసుకోవాలి

ఏఐటియుసి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జిల్లా వైద్యశాఖ అధికారి నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నాం అనిఏఐటియు సి జిల్లా కార్యదర్శి పి శంకర్ కిషోర్ తెలిపారు సోమవారం నెల్లూరులోని జిల్లా వైద్యశాఖఅధికారి కార్యాలయానికి వెళ్లి కావలిలో జరిగినటువంటి ఓ ఘటనపై ఫిర్యాదు చేసేందుకుఏఐటీయూసీజిల్లా సెక్రెటరీ పి శంకర్ కిషోర్, బాధితురాలి భర్త వెళ్లడం జరిగింది వైద్య శాఖ అధికారి వీరి ఫిర్యాదును స్వీకరించకుండానే వీరిపై ఏక వచనంతోదుర్భాషలాడటం జరిగిందని శంకర్ కిషోర్ ఆరోపించారు. అసలు విషయంలోకి వెళ్లిన కావలికి చెందిన కత్తి శ్రీనివాసులు అతని భార్య కత్తి అరుణ శ్రీలక్ష్మీ కి జ్వరంతో బాధపడుతుండగా డాక్టర్ పార్థసారథి వద్ద వైద్యం చేయించుకునేందుకు వెళ్లగా ఆయన ఆమెకు సిటీ స్కాన్ ఎమ్మారై స్కాన్లు తీయించాలని కావలిలోని ఫోకస్ డయాగ్నస్టిక్ సెంటర్ కు సిఫారసు చేశారు. వెంటనే వారు అక్కడికి వెళ్లి ఎమ్మారై సిటీ స్కాన్లు తీయించుకొని ఆ రిపోర్టులను డాక్టర్ చూపించగా ఆయన పరిస్థితి విషమించిందని మీరు వెంటనే నెల్లూరుకు వెళ్లాలని సూచించడంతో వారు వెంటనే నెల్లూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి అక్కడ చూపించుకొక అసలు విషయం బయటపడింది కావలిలోని ఫోకస్ డయాగ్నస్టిక్ సెంటర్లో అవకత ఒక వలనే ఆమె పరిస్థితి క్షీణించిందని ఈ విషయంపై జిల్లా వైద్య శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సంబంధిత డయాగ్నస్టిక్ సెంటర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా వైద్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని వెళ్లగా అక్కడ కూడా తమకు సరైన న్యాయం జరగలేదని ఏది ఏమైనా ఈ విషయంలో జిల్లా వైద్య శాఖ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఫిర్యాదు చేయటానికి వచ్చిన బాధితులపై బాధితులపై అమానుషంగా ప్రవర్తించటం అసభ్య పదజాలాతో దూషించడం జరిగిందని ఈ విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఏది ఏమైనా సామాన్యులకు వైద్యం చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు వంటి వారిపై జిల్లా వైద్య శాఖ అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలన్నారు రోజు కూలికి వెళ్లే కానీ గడవని వారి పరిస్థి ఈరోజు హాస్పిటల్లో వారు మంచం మీద లేవలేని స్థితిలో ఉండటానికి కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఏఐటియుసి తరపున డిమాండ్ చేస్తున్నామని శంకర్ కిషోర్ ప్రకటనలో తెలిపారు.

ఎన్ని కుయుక్తులు పన్నినా విజయం వైసీపీదే -అక్కలరెడ్డి

విశాలాంధ్ర-అనంతసాగరం : జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో విక్రమ్ రెడ్డి గెలుపు తథ్యమని, ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధితోపాటు అనంతసాగరం మండలంలో చేసిన అభివృద్ధి మండల ప్రతిపక్షానికి కనిపించదా అనంతసాగరం మండలం సచివాలయ కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండలంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేసి వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించామన్నారు.ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు , డ్రైనేజ్ కాలువలు మంజూరు చేసిన ఘనత విక్రమ్ రెడ్డికే దక్కుతుందన్నారు. బొమ్మ వరం గ్రామంలో 60 పడకల ఆసుపత్రి పనులు జరుగుతున్నాయన్నారు.ప్రతిపక్షాలు విక్రమ్ రెడ్డి ని స్థాయి లేదన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా మేకపాటిదే గెలుపు తథ్యమన్నారు.

తెదేపా తోనే ముస్లింల అభివృద్ధి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మంగళగిరిలోని సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ముస్లిం మైనార్టీ సమావేశంలో రాష్ట్ర ముస్లింలకు సంబంధించిన పలు అంశాల మీద చర్చ జరిగింది . నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరగబోవు ముస్లిం డిక్లరేషన్ కు సంబంధించిన అనేక అంశాల మీద రాష్ట్ర ముస్లిం మైనార్టీ కమిటీ , ముస్లిం నాయకులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ,ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు ముస్తాక్ మౌలానా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ భాష, కడప మాజీ ఇన్చార్జ్ అమీర్ భాష, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమావేశంలో అనేక అంశాల మీద చర్చించారు. ముస్లింలకు భవిష్యత్తుకు విద్యా వైద్యం, అనేక సంక్షేమ కార్యక్రమాల మీద దృష్టి సారించడం జరిగింది.... ముస్లింలకు ఏదైనా మంచి జరగాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీ వల్లనే జరుగుతుందని, చంద్రబాబు నాయుడు వల్లే జరుగుతుందని ,కమిటీ సభ్యులందరూ ఏక అభిప్రాయంతో తీర్మానం చేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో నారా చంద్ర బాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు తన వంతుగా కృషి చేసి, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు. ఇప్పుడున్న వైసీపీ పార్టీ నాయకులు మరియు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసే అసత్య ప్రచారాలను ఎలా తిప్పి కొట్టాలో కూడా ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. సమావేశంలో పాల్గొన్నవారు షేక్ కపిల్ భాష, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుషేక్ రఫీ, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధిషేక్ రసూల్, ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు.మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

కాకర్ల సురేష్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక నియోజకవర్గం నుంచి తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ జడ్పీ చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. చెంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక డిటిడి కళ్యాణ మండపంలో బూత్ ఇన్చార్జిల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు తెలుగు దేశం పార్టీకి మాత్రమే ఉందని ప్రతి బూత్ ఇన్చార్జిలు ప్రతి గడప ఎన్నికల లోపు ఆరుసార్లు అయిన ఓటు అడగాలని కోరారు. ఉదయగిరి ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ని ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డికి తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శిగా పదవి దక్కడంతో వారికి సన్మానం చేసి పలువురు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకులు చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి వెంకట్ రెడ్డి సిహెచ్ బయన్న కాకర్ల సునీల్ కాకర్ల వెంకట్ రియాజ్ ఆనందరావు గూడూరు వెంకటేశ్వరావు నల్లి పోగు రాజా బొత్స నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాపులకు ప్రాధాన్యత కల్పించింది టీడీపీ మాత్రమే

విశాలాంధ్ర - కావలి : కాపులకు ప్రాధాన్యత కల్పించింది టీడీపీ మాత్రమేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి ఏసు దాసు తెలిపారు. సోమవారం కావలి టీడీపీ కార్యాలయంలో నెల్లూరు జిల్లా కాపునాడు అధ్యక్షులు గుద్దేటి ప్రసాద్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుప్పం నుండి శ్రీకాకుళం వరకు పర్యటన చేపట్టానని, కాపుల ఓట్లను టీడీపీ కి వేయించడానికి కృషి చేస్తున్నానన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కాపులకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి కాపులకు ఎలాంటి పథకాలు అందివ్వలేదన్నారు. కాపులకు చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్ లను కూడా తీసివేయడం జరిగిందన్నారు. అలాగే గ్రేటర్ రాయలసీమ జిల్లాల్లో కాపులకు ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్ గాని ఇవ్వని వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. కాపులను ఆర్థికంగా, రాజకీయంగా, ఉపాధి పరంగా వైసీపీ ప్రభుత్వం దెబ్బ తీసిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ - బీజేపీ - జనసేన ఉమ్మడి అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులను కాపులు గెలిపించుకోవాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. కాపు సోదరులంతా ఏకమై కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పద్మావతి శ్రీదేవి మాట్లాడుతూ కాపు నాయకుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు పై వ్యక్తిగత దూషణ తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాపు జెఏసి సభ్యులు సిద్ది నూకరాజు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మెట వెంకట సుబ్బయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, సాదు శ్రీధర్, కనకకిరీటి రామకృష్ణ, అలహరి నరసింహారావు, లేళ్ళ శ్రీనివాసులు, అమిరిశెట్టి కొండలరావు, వెంగలశెట్టి కళ్యాణి, కూరాకుల చినబాబు, గుద్దేటి సాయికృష్ణ, పాల్గొన్నారు.

నాన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ఉదయగిరి : మా నాన్నను ఆశీర్వదించండి అని మేకపాటి అభినవ్ రెడ్డి నిహారిక రెడ్డి దంపతులు ఇంటింటి ప్రచారం చేశారు సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా నగర్ లో ఇంటింటి ఇంటింటి ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో మారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు తన పెదనాన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి శాసనసభ్యునిగా పార్లమెంట్ సభ్యునిగా నియోజకవర్గంలో విద్యపై ప్రత్యక్ష దృష్టి పెట్టి అనేక కళాశాలలు పాఠశాలలు నిర్మించారన్నారు తన తండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మొట్టమొదటిసారిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని ఆయన ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ఎన్నికల గుర్తు ఫ్యాను గుర్తుపై ఓటేయాలని అభ్యర్థించారు మేకపాటి కుటుంబ సభ్యులు ఈ నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తించి తన తండ్రికి మద్దతు తెలపాలని అదేవిధంగా నెల్లూరు పార్లమెంట్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేణుంభాకం విజయసాయిరెడ్డిని గెలిపించాలని అవ్వ తాతలను అక్కాచెల్లెలను అన్నదమ్ములను కోరారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని నాయకులను కార్యకర్తలను పేరుపేరునా పలకరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు మొదటిగా స్థానిక చర్చి చర్చి దర్గా శివాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు వందలాది మహిళలు అభినవ్ రెడ్డి దంపతులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ కుమార్ రెడ్డి రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి జేసీఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి గ్రామ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తాని ఎద్దాని వస్తు బోర్డ్ డైరెక్టర్ గడాల్ని ఎస్దాని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ ఎంపీటీసీ తిరుపతయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం సుభాని సలీం పెంచలయ్య ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్ హజరత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నేడు కొండ మసుముద్రంలో వైసీపీ ఆత్మీయ సమావేశం



విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని కొండ సముద్రం గ్రామంలోని సర్పంచ్ మన్నం వెంగమ్మ, వెంకట రమేష్ ల ఇంటి వద్ద సాయంత్రం 4:30 నిమిషాలకు ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచ్ మన్నం వెంగమ్మ, వెంకట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరు కానున్నారు. కావున ఈ కార్యక్రమానికి మండలం లో వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

టీడీపీతోనే సకల జనులకు సమాన న్యాయం

బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్వీఎస్. కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇష్టారీతిన కరెంటు ఛార్జీలు, నిత్యావసర ధరలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలను పీల్చి పిప్పి చేసింది ఈ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితే పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో విజయం తథ్యమని, ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెలకు పింఛను4వేల రూపాయలు ఇంటి వద్దనే అందజేస్తాం మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నాకు సైకిల్ గుర్తుపై మీఅమూల్యమైన ఓటువేసిఆశీర్వ దించండి అనికోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభ్యర్థించారుఈ కార్యక్రమంలో తడకపల్లి సుధా రవీంద్ర,గుడ్లదోనవాసుదేవరావు, ఇసుకపల్లి కామేశ్వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

పోర్ట్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : సిఈఓ జిజె రావు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అగ్ని ప్రమాదాల నివారణకు అదాని కృష్ణపట్నం పోర్టు లో ప్రత్యేక విభాగం నిరంతరం కృషి చేస్తూ ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జిజె రావు పేర్కొన్నారు. సోమవారం పోర్ట్ లో నిర్వహించిన జాతీయఅగ్ని మాపక దినోత్సవకార్యకామానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1944 ముంబైలోడక్ షిప్ యార్డ్ లో ప్రమా దంలోఅగ్నిమాపక సిబ్బంది అమరవీరుల స్మారకార్థం దేశంలోని అగ్నిమాపక సేవా సంస్థలుఈ రోజును "ఫైర్ సర్వీస్ డే"గా పాటిస్తారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన నివాళు లర్పించారు. వారంరోజుల పాటు పోర్ట్ లో "ఫైర్ సేఫ్టీ వీక్" గా నేటి నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక సేవా వారోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రోజుల్లో, అగ్ని భద్రతపై అవగాహన పెంచడం, అత్యవసర సంసిద్ధతతో సహాయం చేయ డం, అగ్నిమాపక సేవల విజయాలను గుర్తించడం ప్రజలు తమ ఇళ్లు కమ్యూనిటీలను ఫైర్-సేఫ్ చేయడంలోచురుకుగా పాల్గొనేలా ప్రేరేపిం చడంవంటి వాటిపైఅవగాహన కల్పించడంజరుగుతున్నారు. ఫైర్

సేఫ్టీ డేనిపాటించడానికి:అగ్నిమాపక భద్రతగురించివిద్యను ప్రోత్సహించండం వాలంటీర్‌గాఫైర్‌సేఫ్టీక్యాంపెయిన్‌లలో పాల్గొని అగ్నిమాపక సిబ్బంది విభాగాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్నోవేషన్, టెక్నాలజీలోఫైర్‌ఇన్వెస్ట్‌లో శిక్షణ కసరత్తులనుఅమలు చేయాలిభారతదేశం లో అగ్నిమాపక వార్షిక డేటా ప్రకారం, 2023లో అగ్ని ప్రమాదాలలో689 మందికి గాయాలు కాగా59 మంది మరణించినట్లుగా నమోదయ్యాయని ఆయన వివరించారు.పోర్టులో ఫైర్ సేఫ్టీ పైవారంరోజులుపాటుఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ఫైర్ సేఫ్టీ హెడ్ జి రవీంద్రనాథ్,వివిధ విభాగాల హెచ్ఒడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు

వాలింటర్ రాజీనామా

విశాలాంధ్ర -ఉలవపాడు : జగనన్న కోసం కష్టపడి పనిచేయాలని ఉన్న ఎన్నికల నిబంధనల ప్రకారం వాలంటీర్ పోస్టు అడ్డుగా ఉండడంతో ఈ పోస్టు కన్నా జగనన్నకు పనిచేయడం ముఖ్యమని నిర్ణయించుకున్న కరేడు గ్రామానికి చెందిన తాటిపర్తి సురేంద్ర వాలంటీర్ పదవికి రాజీనామా చేశాడు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో జగనన్న పై అన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి ముప్పేట దాడి చేస్తున్న సమయంలో తాను పాల్గొనలేక పోతున్నానన్న బాధతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పూర్తి స్వేచ్ఛగా పనిచేయాలంటే వాలంటీర్ పదవి అడ్డంకి గా మారిందని తెలిపారు.

అయ్యప్ప స్వామి అన్న ప్రసాద వితరణ భవనం ప్రారంభం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణంలో కనిగిరి రోడ్డు నందు ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ భవనం, మినీ కళ్యాణ మండపాన్ని అర్చకులు పున్నమాచార్యులు సోమవారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల మధ్య స్థలదాత మందలపు వెంకటేశ్వర్లు రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేశారు. శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం, యువ నాయకులు ఇంటూరి రాజేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ భవనానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. భవన నిర్మాణం దాతల సహాయ సహకారాలతో మిగిలిన కార్యక్రమాలు పూర్తి చేసుకుంటామని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు గురు స్వామి కేఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహం, నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరాస్వామి మరియు పిడికిటి వెంకటేశ్వర్లు, వాకా రాజారెడ్డి, స్థల దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థి రమేష్ గౌడ్‌ను గెలిపించండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ సి.పి.ఐ.(ఎం) అభ్యర్థి మూలం రమేష్ గెలిపించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ఎం భాస్కరయ్య, రాష్ట్ర నాయకుల గుంజి దయాకర్, జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తిరుపాలు, తదితర నాయకులుతో వృత్తిదారులు , నెల్లూరు నగరంలోని 39. 40 డివిజన్‌లలో తిరుచిపేట చేపల మార్కెట్‌లో మత్స్యకారులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వృత్తి దారుల రాష్ట్ర కన్వీనర్ ఎం భాస్కరయ్య మాట్లాడుతూ మత్స్యకారులకు ఐస్ బాక్సు ఇచ్చి, సొసైటీలకు 50 శాతం సబ్సిడీతో ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు రుణం ఇవ్వాలని ఇల్లు లేని ప్రతి మత్స్యకారునికి 10 లక్షల రూపాయలతో ఉచితంగా గట్టి ఇల్లు కట్టివ్వాలని వృత్తి సంఘాలు కోరుతున్నాయని ఈ ప్రభుత్వం ధనవంతులకు దోపిడిదారులకే పనిచేస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ 10 సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్న నరేంద్ర మోడీ బీ.సీ.లకు వృత్తిదారులకు చేసిందిఏమీ లేకపోగా బీసీలను ఉద్ధరీస్తానని చెప్పి కనీసం కులగణన కూడా చేయకుండా 18 రకాల వృత్తిదారుల కోసం లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని చెప్పితూ ఎన్నికల ముందు ప్రకటనలు చేస్తూ విశ్వకర్మ కౌసల్య యోజన పథకం అనేపేరుతోవృత్తిదారులందర్నీ ఆదుకుంటామన్నారు. ఉత్తుత్తి మాటలే చెబుతూ, బ్యాంకులకు లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టినబడా బాబులకు వేలకోట్లరూపాయలురాయితీలుఇస్తూ చేతివృత్తిదారులకుఆర్థికంగావెనకబడినవారికి బ్యాంకుల్లో 5% వడ్డీతో రుణాలుఇస్తానని చెప్పడంవిడ్డూరంగా ఉందని. అందుకే కేంద్రంలో ఉన్న బి.జె.పి ని సమర్థిస్తున్న రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తెలుగుదేశం జనసే వంటి రాజకీయ పార్టీలు బీసీలకు, వృత్తిదారులకు రాబోయే ఎన్నికల్లో ఏమి సమాధానం చెప్తారో చెప్పాలని లేకుంటే వృత్తిదారులు వారికి తగిన గుణపాఠంచెప్పాలనిఅన్నారుసిపిఐ, కాంగ్రెస్. ఆమ్ ఆద్మీ. వి.సీ.కే పార్టీలు బలపరిచిన సిపిఐ (ఎం) అభ్యర్థి మూలం రమేష్ ని గెలిపించాలని భాస్కరయ్య కోరారు.

5వ డివిజన్లో సిపిఎం ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజకీయాన్ని వ్యాపారంగా చేసి సంపాదనకు ఒక సాధనంగా మార్చుకుంటున్న బీజేపీ, వైసిపి, టిడిపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి,ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేసుకుని నిరంతరం పోరాడే సిపిఎంను ఆదరించండి నెల్లూరు సిటీ సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. నెల్లూరు సిటీ 5వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ పురంలో ఇంటింటి ప్రచారం చేశారు. మూలం రమేష్ బోడిగాడి తోట ప్రాంతంలో కార్పోరేషన్కు సంబంధించిన డంపింగ్ యార్డు నుంచి దుర్గంతభరితమైన వాసనలు వెదజల్లుతుండటం, ఆ కారణంగా ఈ ప్రాంత వాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న సమయంలో సిపిఎం ఆందోళన కార్యక్రమాలు చేపట్టి డంపింగ్ యార్డును ఆ ప్రాంతం నుంచి తరలించేందుకు కృషి చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రచారం నిర్వహించారు.

దేవి ప్రసన్నకు ఎల్ఎల్ఎంలో గోల్డ్ మెడల్

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : తిరుపతి శ్రీ వేంటేశ్వరవిశ్వ విద్యాలయం క్యాంపస్‌లో 2021-2023 విద్యాసంవ్సరానికి ఎల్ఎల్ఎం కోర్సులో పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. నెల్లూరు నగరం లోని ములపేటకు చెందిన వై. దేవిప్రసన్న పై పరీక్షా ఫలితాలులో 75.2 శాతం మార్కులు సాధించి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సంద ర్భంగా ఆమెను తల్లితండ్రులు, స్నేహితులు, అధ్యాపకులు,ఆమెకు అభినందనలు తెలిపారు. అలాగే ఆమె ముందు ముందు ఇంకా ఉన్నత స్థానానికి చేరుకొనిమంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని కోరారు.అలాగే సీమాంధ్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్రకన్వీనర్ గా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, ఉన్నత చదువులు చదువుతూ విద్యార్థి, యువతకు ఆదర్శంగానిలుస్తుందడం పట్ల అందరూహర్షంవ్యక్తం చేస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - రాపూరు : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం రాపూరులో సినిమా హాల్,ఆర్టీసి బస్టాండ్,ఆర్టీసి గ్యారెజ్ ప్రాంతాల్లో అగ్ని మాపక ఆధికారి వి.కుప్పయ్య, సిబ్బందితో అగ్ని ప్రమాదాల మీద తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రజలకు కన పడేలా గొడపత్రికలను అంటించి ప్రజలకు,పనిచెసె సిబ్బందికి అవగా హన కల్పించి కరపత్రాలను పంపిణి చేశారు. రహదారి పై మైక్ ద్వార అగ్ని ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. అగ్నిమాపక సిబ్బందిఎస్ఎఫ్ఓ వి.కుప్పయ్య, సుధాకర్ వర్ధన్, జి.శ్రీనివాసులు, సూర్యనారయణ,వేంకటేశ్వర్లు, శ్రీనాథ్,బాసిన్ పాల్గొన్నారు.

సాలిపేటలో ఎన్నికల ప్రచారంలోలక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-గుడ్లూరు :గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ లో జరిగిన ఎన్నికలు ప్రచారం పాల్గొన్న బుర్ర మధుసూదన్ యాదవ్ కుమారుడు లక్ష్మీనారాయణ గ్రామంలో గడపగడపకు తిరిగి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తన తండ్రి బుర్ర మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . లక్ష్మీనారాయణ కు గ్రామంలో అడుగు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారుఅనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మేలు జరగాలన్న, ప్రతి పేదవాడు సంతోషం గా ఉండాలన్న , రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ జగనన్న కు సపోర్ట్ గా ఉండాలని,అలాగే రానున్న ఎలక్షన్ లల్లో ఎంపీ అభ్యర్థి గా విజయ సాయి రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి ఐనా తన తండ్రి ని ప్రతి ఒక్కరు అశ్విరదించి ఫ్యాన్ గుర్తు కు ఓట్ వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్, గుడ్లూరు మండల ఎంపీపీ పులి రమేష్,వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండలం జడ్పిటిసి సభ్యులు కోర్సుపాటి బాపిరెడ్డి, గుడ్లూరు మండల జెసిఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, బిల్లా రమణయ్య,, చిట్యాల రవి,గొర్ల రమేష్, కాపులూరి అశోక్ ,గుడ్లూరు మండల సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, గుడ్లూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ జనసేన పార్టీకి భారీ షాక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోజనసేన పార్టీదాదాపుగా కనుమరుగ వుతుంది.ఆపార్టీ జిల్లా అధ్యక్షులురాజీనామా చేసిన నాలుగు రోజులకే డివిజన్ వారీగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు వైసీపీలో స్వచ్ఛందంగా చేరేందుకు క్యూ కడుతున్నారు. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ ప్రత్యేక దృష్టి పెట్టి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్రెడ్డి గెలుపే లక్ష్యంగా వైసిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి 300 మంది వివిధ హోదాల్లో పార్టీకి పనిచేస్తున్న జనసేన నాయకులు, కార్యకర్తలు నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీలో చేరారు. రూరల్నియోజకవర్గం లోని 38వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎస్ సునీల్ కుమార్ 41వ డివిజన్ జనసేనపార్టీ ఇంచార్జ్ గంపలనాగరాజు, దొడ్డవరంరంజిత్, పెనగలూరు సుబీర్,డివినయ్,నవీన్,వంశీ తదితర నాయకులతో పాటు 50 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై జనసేన పార్టీకి రాజీనామా చేసి స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూవారందరికీ భవిష్యత్తులో తగినప్రాధాన్యతనిచ్చి ఏ సమస్య వచ్చినసహాయసహకారాలుఅందించడంజరుగుతుంది అని ఆదాల ప్రభాకర్ రెడ్డిచెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్,వేలూరు శివసునీల్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కాకాణి కృషి :పూజిత

విశాలాంధ్ర-ముత్తుకూరు : చేసింది కాదు ఇంకా ఏమైనా మీకు సమస్యలు ఉన్నాయా అని అడిగిమరీ ప్రజలనుండి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తన తండ్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నిరంతరం తనతో చెబుతుంటాడని కుమార్తె పూజిత తెలిపారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత సోమవారం మండల కేంద్రంలోని మధుర నగర్, ఆదానగర్, రాం నగర్ మత్స్యకార గ్రామాలలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో పాల్గొనే సమయంలో ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు మనం చేసిన అభివృద్ధి కంటే ముందుగా ఏమైనా మీకు సమస్యలు ఉన్నాయా ఉంటే తెలపండి అంటూ వారిని అడగాలని తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెబుతుంటాడని అందువల్లే తాను ఎక్కడికి వెళ్లిన మీ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగుతున్నామని ప్రజలు వారి సమస్యలను ఉంటే తప్పకుండా తెలియజేస్తున్నారని ఆమె తెలిపారు. తన తండ్రి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి ,సంక్షేమం చేయడం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలతో అన్ని వర్గాలకు న్యాయం చేశారని ఆమె తెలిపారు. వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తన తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మూడవ పర్యాయం గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ముత్తుకూరు నాయకుడు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలలో మత్స్యకారులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడమే కాకుండా, మత్స్యకారేతర ప్యాకేజీని మత్స్యకారులకు కూడా మంత్రి పంపిణీ చేశాడని దీనిని గుర్తుంచుకొని మత్స్యకారులు ఆయనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచులు దువ్వూరు హారిక రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు చీకిరి సీనమ్మ, నవీద్ భాష, వెంకటేశ్వర్లు, విజయ కుమార్ రెడ్డి, నాయకులు నెల్లూరు శివప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు, కొప్పోలు నాగభూషణం యాదవ్, శివ, మలి తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

టీడీపీ, వైసీపీ పార్టీలలో భారీ చేరికలు

విశాలాంధ్ర -మనుబోలు : ఓవైపు వైకాపా అభ్యర్థి కాకాని మరోవైపు టిడిపి అభ్యర్థి సోమిరెడ్డితో పాటు వారి కుమార్తెలు సర్వేపల్లి నియోజకవర్గంలోని పల్లెల్లో వాడవాడల తిరుగుతూ ప్రచారాలు సాగిస్తున్నారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇరు పార్టీలో చేరికలు కూడా భారీగా జరుగుతున్నాయి. ఈ చేరికల్లో ఎవరిది పై చేయి తెలియాలంటే మరి కొద్ది రోజులు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కాకాని గోవర్ధన్ రెడ్డి 2014 2019లో చూపిన జోరుని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా మాజీ మంత్రి తన జీవితం సర్వేపల్లికి అంకితం చేశారంటూ మూడోసారి తాను ఎలాగైనా ఘట్టెక్కాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా ఆయనకు బిజెపి జనసేన తోడుగా ఉండడంతో ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. ఇరు పార్టీలో నాయకులు కార్యకర్తలు కూడా ఉత్సాహంగా ప్రచారాలను పాల్గొంటూ తమదే పై చేయి తమదే పై చేయి అంటూ చాలెంజులు విసురుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ నియోజకవర్గం వైపు జిల్లాతో పాటు రాష్ట్రమంతా చూస్తోంది. గత 2019 ఎన్నికల్లో జగన్ గాలిలో 14 వేలకు మెజార్టీ సాధించి కాకాని గోవర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ఈసారి పెను మార్పులు చోటు చేసుకోవడంతో పాటు మూడు పార్టీల కూటమి సోమిరెడ్డికి కలిసి వస్తుందా చూడాల్సి ఉంది.

పంటపాలెంవాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-ముత్తుకూరు : పంటపాలెం సచివాలయం పరిధిలోని 14 మంది వాలంటీర్లు సోమవారం తమ వులకు రాజీనామా చేసి ఎంపీడీవో శ్రీనివాసరావుకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ వ్యక్తిగత ఇబ్బందుల కారణంగా తాము వాలంటీర్లు ఉద్యోగాలకు రాజీనామా చేసినట్టు వారు తెలిపారు. పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఉప సర్పంచ్ దిన్నెలపూడి బ్రహ్మానందం, నాయకులు మారు సుధాకర్ రెడ్డి, జంగారెడ్డి లో మాట్లాడుతూ ఎన్నికల్లో వాలంటీర్లు పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ చెప్పడంతో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని సర్వేపల్లి నియోజకవర్గంలో మూడవ పర్యం గెలిపించేందుకు వాలంటీర్లు తమ పదవులను రాజీనామా చేశారని వారు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : బడుగు వర్గాలకు ఆత్మబంధువుగా, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా, ప్రజలకు రాజ్యాంగ హక్కులను కల్పించుటలో రక్షకుడిగా, ఇప్పటికే ,ఎప్పటికీ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు, ఈ సంఘసంస్కర్త ఆశయాలే శ్వాసగా, తన మాటే బాటగా , ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరుకుంటూ దార్శనికులు, రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత ,భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాలు ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయం, బాలికల ఉన్నత పాఠశాల దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి పూలదండతో ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ పికిష్టయ్య, జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు,కందుకూరు నాయకులు గల్లా వెంకట్రావు షేక్ అవిబుల్లా , కరేటి వెంకటేశ్వర్లు, సిహెచ్ కోటేశ్వరరావు వలేటివారిపాలెం మండల నాయకులు కే పి జాన్సన్ ఎస్కే బాబు, టి తిరుపాలు లింగసముద్రం మండల నాయకులు నర్రా రామయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో అదిరిన టిడిపి చేరికలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం కోవూరుపల్లి అంబేద్కర్ నగర్ బి ఎం ఆర్ గిరిజన కాలనీలలో సోమవారం టిడిపి లోనికి చేర్పుల కార్యక్రమం అదిరింది స్థానిక యువ నాయ కుడు నిడుగుంట ప్రభాకర్ పర్యవేక్షణలో కావలి నియోజక వర్గం తెలుగుదేశం శాసనసభ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మండల కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి పామిడి రవికుమార్ చౌదరి అల్లి మడుగు పంచాయితీ టిడిపి నాయకుడు సముద్రాల దావీదు ఆధ్వర్యంలో పై గ్రామాలలోని యువత మహిళలు పెద్ద ఎత్తున తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు పార్టీలో చేరిన వారందరినీ కృష్ణారెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికాడు కాలనీలను ఒక్కసారి పరిశీలిస్తే ఎంత వెనుకబడి ఉన్నాయో అర్థమవుతుందని తనపై నమ్మకం ఉంచి తనను ఎంఎల్ఏ గా గెలిపిస్తే గ్రామాన్ని దత్తత తీసుకొని అవసరమైన మౌలిక వసతులతో పాటు గ్రామం రూపురేఖలు మారుస్తానన్నాడు. ఈ కార్యక్రమంలో కోవూరుపల్లి పంచాయితీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నేతల తలరాతలు మార్చిన ఒకే ఒక్క ఓటు

- ఏఆర్ కృష్ణమూర్తి, సిపి జోషిలు ఒక్క ఓటుతో ఓటమి

విశాలాంధ్ర - కొండాపురం: మే 13న రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఎన్ని ముఖ్యమైన పనులున్నా ఆ రోజు తప్పక ఓటు వేయండి. నేను ఒక్కడినే ఓటు వేయకుంటే ఏమవుతుందిలే అని అనుకోవద్దు. ఆ ఒక్క ఓటే అభ్యర్థుల తలరాతలు మార్చొచ్చు. ఆ ఒక్క ఓటుకే ప్రభుత్వాలు కూలిపోయేలా చేసిన చరిత్ర ఉంది. దేశ ఎన్నికల చరిత్రలో ఒక్క ఓటుతో సంభవించిన గెలుపోటములు ఒక్కసారి పరిశీలిద్దాం. 1999లో వాజ్ పేయి ప్రభుత్వం ఒక్క ఓటు తేడాతో విశ్వాస పరీక్షలో ఓటమిపాలై కూలిన విషయం తెలిసిందే. 2004లో కర్ణాటక రాష్ట్రంలోని సంతేమరహళ్లి నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో జనతాదళ్ తరపున పోటీ చేసిన ఏ. ఆర్. కృష్ణమూర్తి ఒకే ఒక ఓటు తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున పోటీ చేసిన ఆర్. ధ్రువ నారాయణకు 40,752 ఓట్లు రాగా కృష్ణమూర్తికి 40,751 ఓట్లు వచ్చాయి. ఈ విధంగా కృష్ణమూర్తి అసెంబ్లీ ఎన్నికల్లో ఒకే ఒక ఓటు తేడాతో ఓడిన తొలి అభ్యర్థిగా నిలిచారు. అలాగే 2008లో రాజస్థాన్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నత్వార నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన సిపి జోషి తన ప్రత్యర్థి, బిజెపి అభ్యర్థి కళ్యాణ్ సింగ్ చౌహాన్ చేతిలో ఒకే ఒక ఓటు తేడాతో ఓటమిపాలయ్యారు. దేశ చరిత్రలో అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో ఓడిన రెండవ వ్యక్తి అయ్యారు. దీంతో రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఉన్న జోషి తను ఆశపడ్డ సీఎం పదవికి దూరమయ్యారు. ఆ ఎన్నికల్లో జోషికి 62,215 ఓట్లు రాగా కళ్యాణ్ సింగ్ చౌహాన్ 62,216 ఓట్లు పొందారు. పోలింగ్ రోజున తన డ్రైవర్ ఓటు వేసేందుకు వెళ్తానంటే జోషి వెళ్లనివ్వలేదట. ఆ ఎన్నికల్లో జోషి డ్రైవర్,భార్య, తల్లిఓటు హక్కు ఉపయోగించుకోలేదట.

చెప్పడం కాదు అభివృద్ధిచేసిచూపిస్తాం-సునంద విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారని చెప్పడం కాదు అభివృద్ధికి చేసి చూపిస్తామని, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 100 శాతం నెరవేరుస్తామని వైఎస్సార్సీపీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి సతీమణి సునంద విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆమె తన కుమార్తె నేహారెడ్డి, నెల్లూరు సిటీ, 15 వ డివిజన్, బాలాజీనగర్ లో సోమవారం కార్పొ రేటర్ గణేశం సుజాతమ్మ పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం తాళ్లపూడి తమ స్వగ్రామమని, తన భర్త విజయసాయిరెడ్డి పుట్టి, పెరిగింది అక్కడేనని చెప్పారు. తాళ్ళపూడి గ్రామాన్ని తాము అభివృద్ధి చేసుకున్నామని, అంతకు మించి నెల్లూరు అభివృద్ధి చేస్తామని, విజయసాయిరెడ్డి చెప్తే, ఎట్టిపరిస్థితుల్లోనూ అది చేసి తీరుతారని అన్నారు. పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరీ మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఎంపీ అభ్యర్థిగా నెల్లూరుకు రావడం మనందరి అదృష్టమని ఆయన ఆద్వర్యంలో ఈ ప్రాంతం మనుపెన్నడూలేని అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రచారంలో పార్టీ స్థానిక నేతలుగణేశం వెంకటేశ్వర రెడ్డి,వేనాటి శ్రీకాంత్ రెడ్డి, మహిళా నేతలతో కలిసి ఇంటింటికీ పలకరిస్తూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటేయాలని కోరారు. ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ నుగెలిపించి జగన్మోహన్ని మరోసారిముఖ్యమంత్రి చేయాలని కోరారు. ప్రచారంలో కర్తం జ్యోతి, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి తీర్థం పుచ్చుకున్న తెలుగుదేశం మాజీ సర్పంచ్

విశాలాంధ్ర -బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్, తెలుగుయువత మాజీమండల అధ్యక్షుడు సాతుపాటి ఉదయ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలసి సోమవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నాడు. అతనితోపాటు పార్టీలో చేరిన మరికొందరికి కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన నివాసంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికాడు తనపై నమ్మకంతో పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలిపాడు పై కార్యక్రమంలో వారి వెంట బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు మేకల శ్రీనివాసులు తాళ్లూరు మాల్యాద్రి దేవరకొండ వరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.